

# మనం నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 09 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 5




## ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్‌లు

**– 568 వాహనాల పైన కేసు నమోదు**
**–మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే కఠిన చర్యలు**
**–బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే చర్యలు తప్పవు**
**– ఎస్పీ కె. అపూర్వరావు**

**నల్గొండ, ఫిబ్రవరి 8(మనం ప్రతినిధి) :** జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్.పి కె. అపూర్వరావు మాట్లాడుతూ ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నామని, ఈ రోజు జిల్లా వ్యాప్తంగా సరియైన పత్రాలు,రాంగ్ డ్రైవింగ్, నో హెల్మెట్,ట్రిపుల్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, నో పార్కింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్, విత్ ఔట్ సీట్ బెల్ట్, డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటి వాటిపై టు విల్లర్స్ వాహనాలు 388, త్రి విల్లర్ వాహనాలు 14, ఫోర్ విల్లర్స్ వాహనాలు 114, ఇతర వాహనాలు 52 మొత్తం 568 వాహనాలు పైన కేసు నమోదు చేసి 204200 రూపాయల ఫైన్ వేయడం జరిగింది అని అన్నారు . వాహన దారులు వాహనానికి సంబంధించిన సరియైన పత్రాలు వెంట ఉంచుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత,ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్‌డ్రైవ్ నిర్వహిస్తామని తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని అన్నారు.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులకు చర్యలు తప్పవని అన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో,పబ్లిక్ ప్లేస్ లలో మద్యం తాగితే చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

## దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయం

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**భువనగిరి, ఫిబ్రవరి8(మనం న్యూస్):** ప్రజాహిత కార్యక్రమాలలో అనేక రూపాల ద్వారా దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బస్వాపూర్ గ్రామం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పక్క గ్రామాల నుండి వచ్చి చదువుతున్న ఏడుగురు విద్యార్థినులకు అట్లాంటాలోని ప్రవాస భారతీయుడు వలిగొండ మండలం జంగారెడ్డిపల్లి గ్రామవాసి బుస్సా నాగరాజు మిత్రబృందం బుధవారంనాడు కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా సైకిళ్లను బహుకరించారు. ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ దూర ప్రాంతం నుండి వచ్చి చదువుతున్న విద్యార్తులకు సైకిళ్లు బహుకరించిన వారి ధాతృత్వం మరువలేనిదని, స్వచ్ఛంధ సంస్థలకు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలకు తప్పకుండా హాజరై మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా విద్యాశాఖ నారాయణరెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి ఆండాలు, ప్రధానోపాధ్యాయులు శశికుమార్, రమేష్, వెంకటేశ్వర్లు, అంజనకుమార్, జమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

**– పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి..**

4 లో

# నాలుగో రోజుకు గొల్లగట్టు జాతర



**అర్థరాత్రి కేసారం తరిలివెళ్లిన దేవర పెట్టే**
**భక్తి శ్రద్ధలతో మొక్కుల తీర్చుకుంటున్న భక్త జనం**
**స్వామివారిని దర్శించుకున్న జడ్పీ, మున్సిపల్ చైర్ పర్సన్‌లు**



**సూర్యాపేట ఫిబ్రవరి 08 మనం ప్రతినిధిః** ఎంతో వైభవంగా జరుగుతున్న పెద్ద గ ట్టు లింగమంతుల స్వామి జారత బుధవారం నాలుగోరోజుకు చేరుకుంది. ఉదయం నుండి భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు బారులు తీరారు. మద్యాహ్నం భక్తుల రద్దీ కొంతమేరకు తగ్గుముఖం పట్టిన సాయంత్రం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో భక్త జన సందోహం సాయంకాలం చల్లని సమయంలో తమ చిన్నారులను తీసుకుని కుటుంబ సమేతంగా భక్తులు తరలివస్తున్నారు. పెద్దగట్టు లింగమంతుల స్వామి వారిని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపికాలు దర్శించుకున్నారు. వీరికి ఆలయ కమిటీ చైర్మన్ కోడి సైదులు యాదవ్, ఈఓ కుశలవయ్యలు శాలవతో సత్కరించి మెమోరాండం అందజేశారు. ఈ అర్థరాత్రి స్వామి వారి దేవర పెట్టె సూర్యాపేట మండలం కేసారం గ్రామంలోకి ఊరేగింపుగా యాదవ సోదరులు పూజారులు తరలించారు. నేటితో జారత ఉత్సవాలు ముగిస్తుండం, అదే విధంగా గురువారం సిసి కెమెరాల నడుమ అధికారులు ఆలయ సిబ్బందితో దేవాలయ హుండిలోని కానుకల లెక్కింపు కార్యక్రమం మొదలు కాబడుంతుందని ఇప్పటికే ఆలయ అధికారులు తెలిపారు. దీంతో జాతర వేడుకటు పూర్తికావడంతో అటు అధికారులు, పోలీస్ యంత్రాంగం బందో బస్తును ఇటు అధికారుల విధినిర్వహణలో భాగంగా 5 రోజుల నుండి తలమునకలు అయ్యారు. జాతర ముగుస్తుండటంతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, సిబ్బంది ఎలాంటి అవంచానీయ సంఘటనలకు తావులేకుండా ఇటు పోలీసు యంత్రాంగం భద్రతను కట్టుదిట్టం చేయడంతో భక్తులు ప్రశాంత వాతవరణంలో జరుపుకున్నారు. ప్రతి రెండు సంవత్సారలకు ఒక సారి వచ్చే లింగమంతుల పెద్దగట్టు జాతర తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద రెండో జాతరగా పిలువబుడుతుంది.



## నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

**నడిగుడెం ఫిబ్రవరి 08 మనం న్యూస్‌:** మన ఊరు మన బడి పథకం కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని రత్నవరం ప్రాథమిక పాఠశాల 01 లో మన ఊరు మన బడి కింద మంజూరై నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనుల ను స్థానిక సర్పంచ్ పగడాల పద్మతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ లింగరెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీను, ఉపాధ్యాయులు రవీందర్,కృష్ణయ్య, రామారావు పాల్గొన్నారు.



## పండించే పంట లాభసాటిగా ఉండాలి

**పెన్‌పహాడ్ ఫిబ్రవరి 08 మనం న్యూస్‌:** పండించే పంట రైతులకు లాభసాటిగా ఉండాలని జడ్పీటీసీ మామిడి అనిత అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పతాంజలి ఫ్రూట్స్ ఉద్యానవన శాఖ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రైతు అవగాన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ..... ఆయిల్ ఫామ్ సాగుతో తక్కువ పెట్టుబడి, అధికరాబడి సాధించవచ్చునని పేర్కొన్నారు. ఈ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రధాన్యతను కల్పిస్తుందని, పండించే పంట లాభం చేసి రైతులను ధనవంతులను చేయాలనే ఉద్దేశ్యంతో భారాసా ప్రభుత్వం ప్రత్యమ్నయ అవకాశం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు పొధిళ్ల నాగార్జున, ఉద్యనవన శాఖ అధికారులు జగన్, రవీందర్‌రెడ్డి, మాలిగి రెడ్డి, కృష్ణరెడ్డి, సైదిరెడ్డి, శ్రీనివాస్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## రాజశేఖర్ కుటుంబానికి ఆర్థిక సాయం

**తిరుమలగిరి ఫిబ్రవరి 08 మనం న్యూస్‌:** పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వాటం రాజశేఖర్ ప్రమాధవ శాత్తు మంగళవారం మృతి చెందారు. విషయం తెలిసిన మార్కెట్ చైర్మన్‌కొమ్మినేని స్రవంతి సతీష్, బిఆర్ఎస్ నాయకులు మృతుని కుటుంబానికి రూ. 5వేలను ఆర్థిక సహాయం అందజేసి, సంతాపం వ్యక్తం చేశారు. మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



## గాయపడిన వ్యక్తికి రూ. 85 వేల ఆర్థిక సాయం

**పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** రోళ్లకల్ గ్రామానికి, చెందిన కడారి శివ,తండ్రి యల్లయ్య, ఇటీవలే హైదరాబాద్ లోని, కొత్తపేటలో, రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. పిల్లల పోషణకు పట్టణంలో సోడ బండి నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న యల్లయ్య కు, వారికుటుంబ పరిస్థితిని,దృష్టిలో పెట్టుకొని,ప్రాణాపాయ స్థితిలో ఉన్న,భాధితుడికి, మేమున్నామంటూ గ్రామ యువకులు అండగా నిలిచి తమవంతుగా,85000రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, నిమ్మల విష్ణువర్ధన్ రెడ్డి, పచ్చిపాలా సత్తయ్య,యువకులు, కళ్యాణ్,గిరి, కొండల్,రమేష్, నరేష్, కొండల్, తోపాటు సి.ఎస్. ఫౌండేషన్ చైర్మెన్ గోలి గిరి పాల్గొని, తన వంతు గా 10000రూపాయలుఅందజేసి యువకులను అభినందించారు.



## ఆలయ నిర్మాణానికి రూ. 40 వేల విరాళం

**మోత్కూర్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** మోత్కూర్ మున్సిపాలిటి పరిధిలో కొండాపురం లోని హనుమాన్ ఆలయం నిర్మాణం లో భాగంగా మర్బుల్స్ టైల్స్ కు అయ్యే ఖర్చు 40 వేల రూపాయలను కారుపోతుల కీర్తి వెంకన్న గౌడ్ బుధవారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నీల వెంకటేష్, బీసు రవి, బాలగాని శ్రీనివాస్, బీసు శ్రీనివాస్,మన్నే నరసింహ,మన్నే వెంకటేష్, బీసు మంగమ్మ, బీసు రాము,మన్నే భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



## హైదరాబాద్-విజయవాడ హైవే దిగ్బంధం విజయవంతం చేయండి

**కేతేపల్లి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ నేటికి కేంద్ర ప్రభుత్వం జప్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా హైదరాబాద్ టు విజయవాడ రహదారి దిగ్బంధం చేయడానికి చైతన్యంలో భాగంగా కేతెపెల్లి మండలం కోర్ల పహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్టు పార్టీ ఎంఎస్పీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ హాజరై,మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వస్తే వందరోజుల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెడతాం అని చెప్పి అధికారంలోకి వచ్చి కూడా తొమ్మిది సంవత్సరాలైన వర్గీకరణ బిల్లు పెట్టకుండా మాదిగ మరియు మాదిగ ఉప కులాలను బీజేపీ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల13న మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం జరిగే హైదరాబాద్-విజయవాడ హైవే 65 దిగ్బంధం విజయవంతం చేయాలని మాదిగ మరియు ఉప కులాలు వేలాది సంఖ్యలో జాతీయ రహదారి దిగ్బంధనానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వంగూరి రామన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ కేతెపెల్లి మండల కమిటీ సీనియర్ నాయకులు,వంగూరి ప్రసాద్ మాదిగ,పందిరి రమేష్,వంటేపాక కళ్యాణ్, సిద్దు,కుమ్మరి ఉపేందర్,శివ బొజ్జ సందీప్, బొల్లెపెల్లి ఉపేందర్,ఎడ్ల విజయ్,జీవన్, రమణ ,స్నేహ, కోట మరియమ్మ, సోనియ మరియు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీని అగౌరవపరిస్తే వేటు తప్పదు

### – కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస రెడ్డి

**అనంతగిరి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** పార్టీని అగౌరవపరిస్తే చర్యలు తప్పవని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ అనంతగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చనుపల్లి గ్రామ ఉపసర్పంచ్ గరిడేపల్లి సైదులు గత కొన్ని రోజులుగా పార్టీ లో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ఉన్నారని తెలిపారు పార్టీ నాయకత్వనికి తెలిపి పార్టీ సభ్యత్వాన్ని యూత్ అధ్యక్షుడు పదవిని తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ నుంచి ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గా కొనసాగుతున్న సైదులు కు కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ లు ఎవరు సహకరించరని తెలిపారు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని సహించేది లేదని తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ మండల గౌరవాధ్యక్షులు కొండపల్లి వాసు కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు డేగ కొండయ్య యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీరబాబు పాలవరం గ్రామ శాఖ అధ్యక్షులు మట్టపల్లి రామ కోటయ్య బెల్లంకొండ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి : పల్లపు బుద్ధుడు

**చిట్యాల, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం ఎలికట్టే గ్రామంలో బుధ వారం నాడు బిజెపి జిల్లా నాయకులు శక్తి కేంద్రం ఇంచార్జ్ పల్లపు బుద్ధుడు బిజెపి పార్టీ బలోపేతానికి పార్టీ బూత్ స్థాయి కమిటీలు వేసి దిశా నిర్దేశం చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ చిట్యాల మండల ఉపాధ్యక్షుడు పులుగు శ్రీనివాసులు అధ్యక్షతన ఎలికట్టే గ్రామ 89వ బూత్ కమిటీ అధ్యక్షులుగా చర్లపల్లి లింగస్వామి ని, 90వ బూత్ కమిటీ అధ్యక్షులు గా గుడిపాటి సందీప్ ని నియమించడం జరిగింది. ఈ బూత్ కమిటీలను 22 మంది సభ్యులతో పూర్తిస్థాయిగా కమిటీలు వేసి భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అనునిత్యం ప్రజా సేవలో ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు దగ్గరగా ఉండాలని ఆయా కాలనీలలో తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకొని వారికి చేదోడువాదాడుగా ఉంటూ భారతీయ జనతా పార్టీ భారత ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి పథకాలు తెలియపరుస్తూ వారికి ధైర్యాన్నిస్తూ పార్టీ అండగా ఉంటుందని భరోసానిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పల్లపు బుద్ధుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శవగోని దేవానంద్ గౌడ్, గొలనుకొండ మదన్ మోహన్, అంజయ్య, నరేష్ ,నవీన్, శ్రీను, అనసూర్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్





**హాలియా, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** అనుముల మండలం, మారేపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవం కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, సర్పంచ్లు గుండెబోయిన వెంకన్న, వెంకట్ రెడ్డి, రాములు, నరేందర్ రావు, రవీందర్ రెడ్డి, నాగరాజు, వెంకట్ రెడ్డి, సైదులు, మాజీ సర్పంచ్ గోన శ్రీనువాస్ రావు, దేవాలయ చైర్మన్ గడిద శ్రీకాంత్, ఉపసర్పంచ్ ఏడుకొండలు, గ్రామ శాఖ అధ్యక్షులు మట్టపల్లి వెంకన్న తదితర ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు..

## కిషోర బాలికలకు వివిధ కోర్సులపై ఉచిత శిక్షణ

**హాలియా, ఫిబ్రవరి 8 (మనం న్యూస్)** : అనుముల ఐసిడిఎస్ ఆధ్వర్యంలో దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం నల్లగొండ వారి ఆధ్వర్యంలో14 నుండి 18 సంవత్సరాల వయస్సు గల కిషోర్ బాలికలకు బ్యూటిషన్, టైలరింగ్, కోర్సులపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు సిడిపిఓ గంధం పద్మావతి తెలిపారు టైలరింగ్ కోర్సు కు 25 మంది 8వ తరగతి చదువుకున్న బాలికలకు 45 రోజులు, బ్యూటీషియన్ కోర్సు కు, 25 మంది 8 వ తరగతి, చదువుకున్న బాలికలకు 30 రోజులు శిక్షణ ఇవ్వనున్నారు, ఆసక్తిగల బాలికలు ఐసిడిఎస్ అనుముల కార్యాలయంలో, సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించనైనది.

## తొండలో కంటి వెలుగు కార్యక్రమం



**తిరుమలగిరి ఫిబ్రవరి 08 మనం న్యూస్:** మండల పరిధిలోని తొండ గ్రామంలో 2 విడుత కంటివెలుగు కార్యక్రమం బుధవారం ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత, స్థానిక సర్పంచ్ శాంతరావులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 1680 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 412 మందికి కంటి అద్దాలలో 300 మందికి ఇప్పటివరకు కంటి అద్దాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వందన, వైద్యులు సమంతరాణి, కమ్యూనిటీ హెల్త్ సిబ్బంది బిచ్చు నాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, ఎఎన్ఎంలు లలిత, మాధవి, సరిత, ఎల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

## 54వ ఉర్సుకు హాజరు కావాలని ఎస్సైకు ఆహ్వానపత్రిక అందజేత

### పి.కే.మల్లేపల్లిలో 21 నుంచి 23 వరకు ఉర్సు ఉత్సవాలు



**చింతపల్లి ఫిబ్రవరి 8(మనం న్యూస్):** చింతపల్లి మండలం పి.కే.మల్లేపల్లి గ్రామంలోని 54వ హాజరత్ అబ్బాస్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల 21 నుంచి 23 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సై రమేష్‌కీ బుధవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ మేరకు దర్గా కమిటీ ఛైర్మన్ కేవీ.రమేష్ రాజ్ మాట్లాడుతూ ...మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ...సర్వమతాలకు సమ్మేళనంగా దినదినాభివృద్ధి చెందుతున్న దర్గాలో నిర్వహించే ఉర్సు ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్గనైజర్‌మహ్మద్ సయ్యద్ పాష, కోశాధికారి యూసుఫ్ పాష, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లింగబస్వేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ప్రచార వాహనాలకు ప్రత్యేక పూజలు



**బీబీనగర్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్)** : మండలంలోని పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగబస్వేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఆలయ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి ఆధ్వర్యంలో ప్రచార వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పలు జిల్లాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలబోయిన గణేష్ యాదవ్, ఆలయ ఈవో నరెందర్ రెడ్డి, ఆలయ అర్చకులు జర్పుల రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రథోత్సవం



**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 08(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని శ్రీయోగా నంద లక్ష్మినర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి స్వామి రథోత్సవం సందర్భంగా వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు కొలువు దీరిన నర్సింహస్వామి అమ్మ వార్లను రథోత్సవంపై ఘనంగా నిర్వహించారు. ఆనంతరం రథోత్సవం సందర్భంగా ఫేం బుల్లేట్ బాస్కర్ బృందం మరియు హైదరాబాద్ సిద్దార్ద్ మాధవ్ బృందంచే కామేడీ షో మరియు డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా కుంభం జన్మదిన వేడుకలు





**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి 08 (మనం న్యూస్):** మున్సిపల్ కేంద్రంలో యాదాద్రిభువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ జన్మధిన వేడుకలు టౌన్ కాంగ్రెస్ మరియు ఎన్ఎస్‌యుఐ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మోటే రజితరాజు,గునిగ ంటి వెంకటేష్‌గౌడ్,కుక్క కుమార్,గ్యార సందీప్,వంగూరి పాండు,ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్,రావుల జంగయ్య,బోమపల్లి మల్లారెడ్డి,కొంగరి ప్రకాష్,బండారి ప్రకాష్‌రెడ్డి,రావుల అనిల్‌కుమార్,చెర్కు స్వామి,జక్క యాదగిరి,రావుల రాజు,నారి నరేష్,బాలం బాల్‌రాజ్,చేపూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి: సర్పంచ్ శ్రీదేవీ శ్రీనివాస్

### –ఆసత్య ఆరోపణలు చేయడం సరికాదు




**చింతపల్లి ఫిబ్రవరి 8(మనం న్యూస్):** గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గొడుకొండ్ల గ్రామ సర్పంచి కొండూరు శ్రీదేవీ శ్రీనివాస్ అన్నారు. చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం కార్యదర్శి...వార్డు సభ్యులతో కలిసి గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇటీవల్ల నిధుల దుర్వినియోగంపై వార్డు సభ్యులు చేసిన ఆసత్య ఆరోపణలు సరికావన్నారు.గొడుకొండ్ల గ్రామానికిరూ.2, 74, 17, 268 డ్రా చేసి వాటిని దుర్వినియోగం చేయకుండా అభివృద్ధి పనులకు వినియోగించామన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు...44, 61, 572, విద్యుత్తు ఛార్జిలు–36, 68, 582, అండర్ డ్రైనేజీకి–80, 75, 631, పల్లె ప్రగతి కోసం–12, 29, 614, ట్రాక్టర్, ఆటోకు డీజీల్ కొరకు–4, 43, 331, వీధి దీపాలకోసం–11, 85, 297, సీసీ రహదారులు, ట్రాక్టర్ కొనుగోలు, తదితర ఖర్చుల నిమిత్తం–81, 33, 241 వీటికి సంబంధించి వినియోగించామన్నారు. మహిళ సర్పంచిపై లేనిపోని ఆరోపణలు చేసి క్షోభకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## గోపాల స్వామి ఆలయంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### ...ఛైర్మన్ కాశగోని యాదయ్య, ధర్మకర్తల ఆధ్వర్యంలో పనులు ప్రారంభం



**చింతపల్లి ఫిబ్రవరి 8(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామంలోని శ్రీవేణుగోపాల స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కాశగోని యాదయ్య ఆధ్వర్యంలో బుధవారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు వర్షం వచ్చినప్పుడు ఆలయంలో నీరు ప్రవేశించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. పాత స్లాబ్‌ను తొలగించి నూతనంగా స్లాబ్ వేయుటకు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా యాదయ్యమాట్లాడుతూ....ఆలయాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఆలయంలో నిత్యం దూప, దీప నైవేద్యాలుఏర్పాటు చేసి ఆధ్యాత్మికను పెంపుదించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఆకుతోట నరసింహ, వార్డు సభ్యులు తమ్మడగోని శంకర్, సిద్ధగోని రాజు, పల్లపు శ్రీనివాస్, మైనార్టీ బీఆర్ఎస్ నాయకులు ఎండి.అజీం, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన దాసరి తిరుమలేష్



**మోత్కూర్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్)** : రక్తదాన శిబిరం నేటి యువతకి స్ఫూర్తిదాయకమని, ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ అన్నారు మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో బుధవారం మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో కురుమేటి నవీన్అధ్యక్షతన తొంట నరేందర్ నిర్వహణతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ తలసేమియా ( ఎముక మురుగలో హిమోగ్లోబిన్ లో ఉండే ఎర్ర రక్తకణాలు ఉత్పత్తి ఆగిపోవడం) పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరం నేటి యువతకి స్ఫూర్తిదాయకమని ఈ రోజులలో యువత ముందుకు వచ్చి రక్తదానం చెయ్యాలని ఏ ఒక్కరూ రక్తంతం లేకుండా చనిపోవద్దనే ఉద్దేశంతో నేడు ఈ కార్యక్రమం నిర్వహించామని తలసీమియా అనేది జన్యు పరమైన వ్యాధి దీని గురించి అవగాహన కల్పించి రక్తదానంలో ప్రతి ఒక్క యువత అలవారచుకోవాలని రక్తదానం వల్ల ఒక నిండి ప్రాణాన్ని కాపాడినవారమైతాము అని అన్నారు మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో తన మిత్రులతో కలిసి 5వేల మందిపైగా అవసరమైనప్పుడల్లా రక్తం అందించడం మరియు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి సంస్థకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుకార్యక్రమంలో మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నవీన్, సంస్థ సలహాదారులు తొంట నరేందర్, సంస్థ ఉపాధ్యక్షులు కురుమేటి నరేందర్, తొర్ర ఉప్పలయ్య, ఎ రాములు, మోతే విజయ రెడ్డి, రాచకొండ బాలరాజు, బండి రాజు, సాయికిరణ్, నాగరాజు, చింటూ, గ్రామ పెద్దలు మరియు సంస్థ సభ్యులు నల్ల నవీన్, జనగాం నితిన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

## – పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి..



**బీబీనగర్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** మండలంలోని మహదేవపూర్ గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి, శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్ గా ఆకుల శ్రీనివాస్, ధర్మకర్తలు ఆకుల ప్రభాకర్, చెవుల సత్తిరెడ్డి, కందాడి వెంకట్రామిరెడ్డి, జస్వంత్ సింగ్, దండెం వెంకటేష్, మునిగల్ల బాలపుష్పకృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సమిష్టి కృషితో ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకారించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రుద్ర వెంకటేష్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుమతి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి పింగల్ రెడ్డి, ఉపసర్పంచ్ అనిత, వార్డు సభ్యులు మునిగల్ల మధు, వెంగల భాస్కర్ రెడ్డి, గాండ్ల అశోక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆకుల ప్రభాకర్, నాయకులు స్వామిరెడ్డి, కురిమిండ్ల కృష్ణారెడ్డి, పంజాల రమేష్ గౌడ్, పాలకూర జంగయ్య, ఆల్వ మోహన్ రెడ్డి, బాదిని అంజనేయులు, ఆకుల సాయి, పచ్చిమట్ల వంశీగౌడ్, మునిగల్ల మధుసూదన్, ఆలయ అర్చకుడు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేసిన టీఎన్జీవోస్ నాయకులకు అభినందనలు



**నల్లగొండ, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సమస్త రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 1% కాంట్రిబ్యూషన్, సంపూర్ణ స్థాయి హెల్త్ కార్డులను మంజూరు చేస్తామని, సమస్త కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని, ఉద్యోగులకు సంబంధించిన ఏ సమస్యలనైనా దశరవారీగా పరిష్కరిస్తామని తెలియజేసినందుకు టీఎన్జీవోస్ యూనియన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కి తెలియచేస్తూ, ఇట్టి సమస్యలను పరిష్కరించడంలో నిత్యం ఉద్యోగ పక్షాన నిలబడి ప్రభుత్వానికి విన్నవించి సమస్యలు పరిష్కరింప చేయుచున్న రాష్ట్ర టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఎంప్లాయిస్ జెఏసి చైర్మన్ మామిళ్ళ రాజేందర్ కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయగంటి ప్రతాప్ లకు బుధవారం హైదరాబాదులోని టీఎన్జీఓస్ భవన్ లో నల్గొండ టీఎన్జీవోస్ యూనియన్ ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జీతాలు ఐదో తారీకు లోపల పడేవిధంగా చూడాలని, సిపిఎస్ ను రద్దు చేయించాలని, ఈ కుబేర్ లో ఒక్క బిల్లు కూడా పెండింగ్ లేకుండా గా అన్ని మంజూరు అయ్యే విధంగా చూడాలని యూనియన్ కేంద్ర సంఘానికి విన్నవించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ల మురళి, జిల్లా కోశాధికారి మేడి జయరావు, జిల్లా ఉపాధ్యక్షులు మర్రిపూడి శ్రీనివాసరావు, కొండమల్లేపల్లి యూనిట్ అధ్యక్షులు కత్తుల మనోజ్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

## – టిపిసిసి ఉపాధ్యక్షురాలు పద్మావతి రెడ్డి



**అనంతగిరి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** ఆధ్యాత్మికత తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందనీ కోదాడ మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షురాలు పద్మావతి రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని బొజ్జగూడెం తండా లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కోదండ సీతా రామ స్వామి ఆలయ నిర్మాణ పనులను ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆమె పరిశీలించారు ఆలయ నిర్మాణ ప్రదేశంలో పూజలు నిర్వహించి ఆమె మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు మీరందరు గుడి నిర్మాణానికి ఎనలేని కృషి చేస్తున్నారని అదే స్ఫూర్తితో నేను దేవాలయ నిర్మాణానికి అన్ని విధాలా సహకారమందిస్తానన్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని పూలమాల శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు వైస్ ఎంపీపీ రామ ఉప సర్పంచ్ హరి ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వరిలో కాండం తొలుచు పురుగు నివారణపై రైతులకు అవగాహన



**పెన్‌పహాడ్, ఫిబ్రవరి08(మనం న్యూస్):** పెన్‌పహాడ్ మండల పరిధిలోని పోట్లపహాడ్ గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి డి. రామారావునాయక్ బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో తరుచు కాండం తొలుచు పురుగు ఆశించడం వరిలో దిగుబడి తక్కువ వస్తుందన్నారు. నివారణకు రైతులులు కార్బోఫ్రే హైడ్రో క్లోరి 2గ్రామాలు లేదా క్లోరంట్రి ప్రోలే 0.03మిల్ల లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయ్యాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణసందీప్, ఏఈ జ్యోస్న, రైతులు రామినేని కృష్ణయ్య, ఎల్లమ్మ, వెంకన్న, నారాయణ, పితాంబరం జగన్, గొబ్బి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు పరిరక్షణ సమితి ర్యాలీని విజయవంతం చేయాలి



**నల్లగొండ, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** ఫిబ్రవరి 10 న నిర్వహించే సమాచార హక్కు చట్టం అవగాహన ర్యాలీ ని విజయవంతం చేయాలని జాతీయ చైర్మన్ డాక్టర్ కేశవులు పిలుపునిచ్చారు. బుధవారం సమాచార హక్కు పరిరక్షణ సమితి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రేపు 8:30 నిమిషాలకు ప్రజారాలి తిరుమల నగర్ నుండి బండమీదిగూడెం వరకు కోలాటం కళాకారులచే ఆరంభించి ప్రముఖ అధికారులు ముఖ్యంగా తిరుమల నగర్ లో ప్రారంభం అవుతుందని అన్నారు.సదస్సు సమావేశ వేదిక బండమీదిగూడెం బండమీది పరమేశ్వరి వ్యవసాయ క్షేత్రం వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం పరిరక్షణ సమితి ధ్యేయంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అపెక్స్ కమిటీ కన్వీనర్ వైద్యం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కన్వీనర్ బండమీది అంజయ్య, జిల్లా కన్వీనర్ కత్తి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కో కన్వీనర్ చేపూరి సతీష్ కుమార్, మహిళా విభాగం నాయకురాలు జినుగు జ్యోతి రెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ చింతపల్లి సదాలక్ష్మి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బచ్చగొని దేవేందర్,మహిళా విభాగం కోఆర్డినేటర్ దుబ్బ కొండమ్మ ,జ్యోతి, జినుగు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మేకల యాదన్న యాదవ్‌ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



**నల్లగొండ, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పిలుపుమేరకు తెలంగాణలో 20% ఉన్న యాదవులకు యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి బడ్జెట్లో 5వేల కోట్లు కేటాయించలానే డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇవ్వడం జరిగిందని యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల యాదన్న యాదవ్ అన్నారు. బుధవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి ఉద్దేశించి టూ టౌన్ పోలీసులు ఉదయం హౌస్ అరెస్ట్ చేశారని అన్నారు. జిల్లా అధ్యక్షుడు యాదన్న తో పాటు తో పాటు యాదవ సంఘం నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు అల్లివేణు యాదవ్, యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు వల్లపు మల్లేష్ యాదవ్, కనగల్లు మండల యాదవ సంఘం అధ్యక్షులు జెట్టి శ్యామ్ యాదవ్, యువజన సంఘం జిల్లాఅధ్యక్షులు కన్నెబోయిన సైదులు యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లబెట్టి పురుషోత్తం యాదవ్, యాదవ్, యాదవ యువజన సంఘం నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షులు సుంకరబోయిన సత్యనారాయణ యాదవ్, తిప్పర్తి మండల అధ్యక్షులు జక్కలి శంకర్ యాదవ్,జిల్లా యాదవ సంఘం నేతలను హౌస్ అరెస్ట్ చేసి టూటౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి8(మనం న్యూస్):** ఆత్మకూర్(ఎం) గ్రామ లబ్దిదారులు జిల్లాల ఉదయశ్రీ తండ్రి శేఖర్‌రెడ్డి, ఎలిమినేటి పావని తండ్రి తిరుమల్‌రెడ్డి, మేకల మమత తండ్రి దశరథరెడ్డి, మహ్మద్‌నేహ తండ్రి అజ్మత్ అలీలకు ప్రభుత్వం అందించే కల్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ ఒక లక్ష నూట పదహారు రూపాయల చెక్కులను గ్రామ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్లానింగ్ స్టాటిస్టిక్స్ అధికారి జయంత్, నోముల వెంకట్‌రెడ్డి, రంగ స్వామి, ఎండీ జమాల్, ఎండీ అహ్మద్, ఎలిమినేటి సురేష్‌రెడ్డి, తవిటి ఉదయ్, విఆర్‌ఏ ఉగ్గే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయికి బానిసలుగా మారి భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

## టూ టౌన్ సిఐ చంద్రశేఖర్ రెడ్డి గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ యువకులకు కౌన్సిలింగ్

**నల్లగొండ, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** ఉజ్వలమైన భవిష్యత్తు కలిగిన యువకులు గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారవద్దని నల్లగొండ టూ టౌన్ సిఐ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు.బుధవారం నల్లగొండ టూ టౌన్ ఎస్.ఐ. రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో టూ టౌన్ పరిధిలో గంజాయి సేవిస్తూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన యువకులు, మైనర్ విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి సేవించడం వల్ల భవిష్యత్తుతో పాటు ఆరోగ్యం చెడిపోతుందని అన్నారు. ఎన్నో ఆశయాలతో చదివిస్తున్న తల్లితండ్రుల ఆశలను గంజాయికి బానిసలుగా మారి నిర్వీర్యం చేయవద్దని హితవు చెప్పారు. విద్యార్థులు, యువకుల తల్లిదండ్రులు సైతం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ తమ పిల్లల కదలికలు, స్నేహాల పట్ల అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షించాలని చెప్పారు. పిల్లలు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరే వరకు వారు ఎక్కడికి వెళ్తున్నారని చూడాలన్నారు. మంచి సమాజ నిర్మాణం కోసం తాము చేస్తున్న కృషికి యువత, వారి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. నల్లగొండ పట్టణాన్ని గంజాయి రహిత పట్టణంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు




చేపడుతుందని, ప్రజలంతా తమతో సహకరించాలని కోరారు. గంజాయి అక్రమ రవాణా, సేవించడం ఎవరు చేసినా శిక్షార్హులని, అలాంటి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. గంజాయి విషయంలో నిరంతర నిఘాతో పాటు తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. యువత చెడుదోవ పట్టకుండా, చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా చూడాల్సిన బాధ్యత వారి తల్లిదండ్రుల పైన ఉన్నదన్నారు. టూ టౌన్ పరిధిలో గంజాయి తో పాటు మైనర్ల డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, లైసెన్స్ లేకుండ వాహనాలు నడిపే విషయాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు గంజాయి సేవిస్తూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన ఏడుగురు యువకులు, మైనర్లను బైండోవర్ చేసినట్లు టూ టౌన్ ఎస్.ఐ. ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా కుంభం జన్మదిన వేడుకలు

**భువనగిరి, ఫిబ్రవరి8(మనం న్యూస్)ః** డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాయగిరిలోని అనాధవృద్ధులకు ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్లు అన్నదానం నిర్వహించారు. అలాగే పచ్చలకట్ట శివాలయంలో భక్తులకు అన్నదానం కార్యక్రమంను మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చల్లగురుగుల రఘుబాబు ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నిండు నూరేళ్ల ఇలాంటి పుట్టిన వేడుకలు జరుపుకుని పేదలకు, ప్రజలకు సేవాలిందించాలని ఆయన కోరారు. కుంభం అభిమానులు, నాయకులు ఆయనకు గజమాలను వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ తంగెళ్లపల్లి రవికుమార్, ఎన్ ఆదినారాయణ, రంగ శ్యామ్‌గౌడ్, కుచుల ప్రసాద్, ఉడుత కార్తీక్, బాలరాజ్, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే అన్ని మండలాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు.







# సాగర్‌లో ఘనంగా నిమ్మల రాములు 28వ వర్థంతి

**నాగార్జునసాగర్, ఫిబ్రవరి8(మనం న్యూస్)ః** మాజీ శాసనసభ్యులు, కీర్తిశేషులు నిమ్మల రాములు 28వ వర్థంతిని నాగార్జునసాగర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. విజయ విహార్ ఆవరణలోని నిమ్మల రాములు విగ్రహం వద్ద కుమారుడు నిమ్మల నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిమ్మల రాములు విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు కర్ల బ్రహ్మానందరెడ్డి, సత్యనారాయణరెడ్డి, భూషరాజుల కృష్ణయ్య, ఊర శ్రీనివాస్, రాకేష్, నిమ్మల రాములు, రాంమ్మూర్తి, మహేష్, నరహరి, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**నల్లగొండ, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) ః** వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తిప్పర్తి ఎస్ఐ వాస ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు .తిప్పర్తి మండల కేంద్రలో బుధవారం వాహనాలను తనిఖీ చెసారు .ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లడుతూ ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించి ,డ్రైవింగ్ లైసెన్సు,కలిగి ఉండాలని ,వాహానాలకు ఇన్సూరెన్సు ,పలురకాల పత్రాలను కలిగి ఉండాలని సుచించారు . ప్రతి వాహానానికి నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని ,నెంబర్ ప్లేట్ లెని వాహానాలను సీజ్ చేస్తామని హెచరించారు . మద్యం సేవించి వాహానాలను నడపవద్దని , మైనర్లకు ద్విచక్ర వాహానాలు ఇవ్వరాదని సుచించారు .ఎస్సు వెంట సిబ్బంది ఏ ఎస్సు మట్టయ్య ,వసీం ,సతీష్ ,సలీం తదితరులు పాల్గోన్నారు



# ఘనంగా డిసిసి అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆత్మకూర్ (ఎం), ఫిబ్రవరి8(మనం న్యూస్)ః** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆత్మకూర్(ఎం) మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలంగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడ నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, కట్టెకోల హన్మంతు, నోముల వెంకటరెడ్డి, కొనన కిష్టయ్య, నాగం లక్ష్మారెడ్డి, మురారిశెట్టి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధవనం సందర్శించిన అటవీశాఖ రీజనల్ డైరెక్టర్

**నాగార్జున సాగర్, ఫిబ్రవరి8(మనం న్యూస్)ః** బుద్ధవనంను బుధవారం అటవీశాఖ రీజనల్ డైరెక్టర్ త్రినాథ్‌రావు సందర్శించారు. అమ్రాబాద్ అటవీ పరిధిలో శాఖాపరమైన అటవీ పరిశీలనకు ఆయన కేంద్ర అటవీశాఖ నుంచి వచ్చారు. బుధవారం సాగర్ అటవీ డివిజన్ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాల పరిశీలనలో భాగంగా బుద్ధవనం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధవనం అద్భుతమైన నిర్మాణం అని అందులో మహా స్థూపం మహా అద్భుతం అన్నారు. బుద్ధవనం సందర్శన తనను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. వీరికి స్థానిక టూరిజంగైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితో పాటు జిల్లా అటవీశాఖ అధికారి రాంబాబు, ఎఫ్‌డిఓ సర్వేశ్వర్‌రావు, స్థానిక అటవీ శాఖ అధికారులు రమేష్ తదితరులు ఉన్నారు.



# గురు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్నాక్స్ పంపిణీ

**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 8(మనం న్యూస్)ః** నాగార్జున సాగర్ హిల్‌కాలనీలోని ప్రభుత్వ హైస్కూలు నందు చదువు తున్న పదవతరగతి విద్యార్థులకు గురు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది. గురు వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఉదయశ్రీ మాట్లాడుతూ చదువుకుంటున్న పేద విద్యార్థులకు ప్రతిరోజు వారంరోజుల పాటు స్నాక్స్ పంపిణీ చేస్తామని తెలిపారు. సొసైటీ ద్వారా విద్యార్థులకు మరిన్నీ సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

